www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 31, జూలై 2024 పేజీలు: 04





# మాటేడులో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో తన క్యాడర్‌తో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహంకాళి దేవేందర్
- మాటేడు అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: దేవేందర్

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-జులై 30:

పాలకుర్తిలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరికలు నేపథ్యంలో తొర్రూరు మండలం మాటేడు గ్రామంకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహంకాళి దేవేందర్ తన క్యాడర్ తో పాలకుర్తి బృందావనం గార్డెన్లో ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యం లో కండువా కప్పుకొని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ మాటేడు లో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు 2024 బడ్జెట్ మిగతా 2లో..





# విద్యారంగంపై బీఆర్ఎస్ దృష్టి పెట్టలేదు

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- నవ్వాలో.. ఏడువాలో.. అర్థమైతలేదు అధ్యక్ష



హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్ బ్యూరో)-జూలై 30:

తెలంగాణ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. మంగళవారం జరిగిన సమావేశాల్లో పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అసెంబ్లీలో మొదటిసారిగా మాట్లాడారు. తన నియోజకవర్గంలోని పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా రుణమాఫీ విషయంలో సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో విద్యారంగంపై దృష్టి సారించలేదు. ప్రభుత్వ స్కూళ్లలో కనీసం మౌలిక వసతులు కూడా కల్పించలేదు. పల్లెబాట కార్యక్రమంలో ఊర్లలో పర్యటిస్తున్న సమయంలో ఆ స్కూళ్లను మిగతా 2లో..

# ప్రభుత్వోద్యోగికి చెట్లతో ప్రాణభయం?

- అటవీ శాఖ జిల్లా కార్యాలయం పక్కనే భారీ వృక్షాలు నరికివేత
- సోయితప్పి నిద్రపోతున్న అటవీశాఖ అధికారులు..
- పాలసీతలీకరణ కేంద్రానికి నేనే రారాజును
- గుట్టుచప్పుడు కాకుండా రూ.వెలలో అమ్మకాలు?
- ఆలస్యంగా దర్యాప్తు పడుతున్న అటవీ శాఖ అధికారులు

2లో..



# విద్యారంగంపై బీఆర్ఎస్ దృష్టి పెట్టలేదు

(మొదటిపేజీ తరువాయి..)

చూస్తుంటే ఎంతో బాధ కలిగింది. టాయిలెట్స్ అయి తే మరీ దారుణంగా ఉన్నాయి. ఉన్న చోట వాటి మెయిం టెనెన్స్ లేదు. విద్యార్థులు కింద కూర్చోని చదువుకుంటు న్నారు. ఇదే కాకుండా విద్యార్థులకు తగ్గట్టుగా స్కూళ్లలో ఉపాధ్యాయులు లేరు. ఇన్ని సమస్యలు ఉన్నా కూడా గత ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదో అర్థం కావడంలేదు. ఈ కారణాల వల్ల ఎంత పేదవారైనా తమ పిల్లలను ప్రైవే ట్ స్కూళ్లలోకే పంపిస్తున్నారు. వేర్లు మంచిగా ఉంటేనే చెట్లు మంచిగా ఉంటాయి. స్కూల్స్ మంచిగా ఉంటేనే విద్యార్థుల భవిష్యత్ మంచిగా ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగం క్రమంగా మెరుగుపడుతుంది. ఇంకాస్త దృష్టి సారించాలి. విద్యారంగంలో విషయంలో గత ప్రభుత్వం చేయలేని పనులను మన ప్రభుత్వం చేసి చూపించాలి. స్కూళ్లలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి. విద్యారంగానికి మన ప్రభుత్వం బడ్జెట్ లో అత్యధికంగా నిధులను కేటా యించినందుకు సంతోషంగా ఉంది. దీనిని బట్టే అర్థమ వుతుంది. రుణమాఫీ విషయంలో చాలా సంతోషంగా ఉంది. ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం రుణమాఫీ చేసి చూపించాం. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని నిరూపించాం. రుణమాఫీ



విష యంలో గర్వంగా ఉంది. రుణమాఫీ చేసి నందుకు ప్రభు త్వానికి పాలకుర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను' అంటూ ఆమె పేర్కొన్నారు.





# మాటేడులో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్







(మొదటిపేజీ తరువాయి..)

సమావేశంలో రైతులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందన్నారు కావున గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని వారు పేర్కొన్నారు పార్టీ కోసం మాటేడు గ్రామ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని వారన్నారు మాటేడు నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మహంకాళి బుజ్జి వెంకన్న మహంకాళి హైదరాబాద్ వెంకన్న రామచందర్ ఒంగోలు వాసు మహంకాళి అనిల్ వెంకట సాయిలు ఐలయ్య ముత్తయ్య సాయి బాబా జగదీష్ సాధిక్ సందీప్ దేవేందర్ వెంకన్న ముత్తయ్య ఐలయ్య మరి కొందరు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి కాకిరాల హరి ప్రసాద్ పెదగాని సోమయ్య మండల పార్టీ అధ్యక్షులు సొంచు సంతోష్ అచ్చి రెడ్డి వివిధ మండల నాయకులు మాటేడు గ్రామ అధ్యక్షుడు నలమస మహేష్ సీనియర్ నాయకులు సురేందర్ రాజు దినేష్ రాజు యువ నాయకులు సునీల్ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వోద్యోగికి చెట్లతో ప్రాణభయం?



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్ చారకొండ వెంకటేష్)-జూలై 30:**

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో చెట్లు నరికితే అటవీ శాఖ అధికారులు చట్టపరంగా కేసులు నమోదు చేయడం పట్ల ఎంతటి వారైనా చెట్లను నరికేందుకు ముందుకు రారు. అలాంటిది అచ్చంపేట అటవీ శాఖ జిల్లా కార్యాలయానికి అనుసరించుకొని ఉన్న పాలశీతలీ కరణ కేంద్రంలో మేనేజర్ గా ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహిస్తూ... భారీ వృక్షాలపై కన్ను పడింది. పాలసీ తలీకరణ కేంద్రంలో విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. అందులో ఉన్న భారీ వృక్షాలు విద్యుత్ వైర్లకు తాకుతూ షార్ట్ సర్క్యూట్ కావడం పట్ల ఆ శాఖ అధికారులకు సమాచారం తెలపడం పట్ల ఈనెల 22న సంఘటన స్థలానికి వచ్చి ఎక్కడెక్కడ విద్యుత్తు తీగలకు కొమ్మలు తగులుతున్నాయో.. వాటిని విద్యుత్ శాఖ వారు తొలగించారు. ఇదే అదునుగా చేసుకున్న పాలసీతలీ



కరణ మేనేజర్ కృష్ణ దాదాపు 12 నుంచి 14 చెట్లను పూర్తిగా నేలమట్టం చేశారు. ఉన్న భారీ వృక్షాలను నరికి వేయడంతో పాటు గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వ ఆస్తిని నాలుగో కంటికి తెలియకుండా రూ. వేలలో అమ్మేసి ఏమీ తెలియని విధంగా ఉన్నారు. భారీ వృక్షాలను తొలగించిన విషయం పట్టణంలోని ఆ నోట ఇనుట ప్రజలు చర్చించుకోవడం జరిగింది.

## అటవీ శాఖ అధికారులు సోయతప్పి నిద్రపోతున్నారు...?

జిల్లా అటవీశాఖ కార్యాలయానికి అనుసరించుకొని ఉన్న పాలసీతవీకరణ కేంద్రంలో 12 నుండి 14 వరకు భారీ వృక్షాలను తొలగించిన సోయితప్పి నిద్రపోతున్న విధంగా అటవీశాఖ అధికారులు ఉండడంపై తీవ్రస్థాయి లో పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యో గులకు ఒక లెక్క.. సామాన్య ప్రజలకు ఇంకో లెక్కన అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కార్యాలయానికి అను సరించుకొని ఉన్న చెట్లను తొలగిస్తుంటే ఎవరికి తెలియ నట్లుగా వ్యవహరించడం ఏంటని పట్టణ ప్రజలు క్షేత్రస్థా యిలో ఆరోపణలు చేస్తున్నారు. ఓ పక్క అటవీశాఖ ఆధ్వర్యంలో వేలకు వేలు మొక్కలు నాటుతుంటే... కళ్ళ ముందే భారీ వృక్షాలను నరికివేసి... ప్రభుత్వ ఉద్యోగి తన ఖజానా అన్నట్లుగా అమ్మేయడం ఎవరి సొత్తు అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పాల కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న మేనేజర్ కృష్ణను తక్షణమే విధుల నుండి తొలగించి తీరాలని ప్రజలు అంటున్నారు.

## పాలసీతలీకరణ కేంద్రానికి నేనే రారాజును..

ఈ పాలశీతలికరణ కేంద్రానికి నేనే రాజును... నేనే మంత్రి... నేను ఏం చేసినా... నన్ను అడిగే నాధుడే లేడు అన్నట్లుగా... భారీ వృక్షాలను నరికివేసి... తన ఆస్తి అన్నట్లుగా ప్రభుత్వ ఖజానాకు తోట్లు పొడుస్తూ, మూడో కంటికి తెలియకుండా వేల రూపాయలకు చెట్లను అమ్ముకోవడం జరిగింది.

.... ఆ చెట్లతో ప్రాణ భయం ఉంది... వామ్మో ఆ చెట్లు ఎప్పుడు ఇరిగి పడతావో నాని కుంటి షాకుతో ఉన్న చెట్లను నరికి వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.




**ఐఎఫ్ఎస్సి (రేంజ్ ఆఫీసర్) సుశాంత్ గోబిడి వివ రణ కోరగా.. పాలసీతలీకరణ కేంద్రంలో సుబా బుల చెట్లు నరికి వేయడం పై సంబంధిత సెక్షన్ ఆఫీసర్ బాలకృష్ణ, బీట్ ఆఫీసర్ చంద్రమౌళిలను మంగళవారం ఎంక్వైరీ చేయడానికి పంపించడం జరిగిందని తెలిపారు. అందులో మొత్తం 14 శు భాభిల చెట్లను నరికి వేయడం వాస్తవమే నాని, నరికి వేసిన చెట్లను మెజర్మెంట్ ప్రకారం ఎవరి పర్మిషన్ లేకుండా అమ్ముకోవడం సరికాదన్నారు. ఇట్టి విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకుంటామని నేటి ఫోకస్ న్యూస్ తో తెలిపారు.**





## నూతనంగా వచ్చిన మాలలు ఎస్ఐకి సన్మానం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జూలై 30:**

అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలానికి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న గురుస్వామిని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూలె కేశవులు, అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షుడు పంబ వెంకటస్వామిలు ఎస్ఐకి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. మంగళవారం ఎస్సైని మాల నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బల్మూరు మండల కన్వీనర్ పెరుమళ్ళ రవికుమార్. గోవు కాశీనాథ్ చింత గణేష్, గంధం యాదయ్య, చాయిని నరసింహాలు ఉన్నారు.

## తహసీల్దార్ శివ శ్రీనివాస్ ను సన్మానించిన పార్టీ ల నేతలు



**కల్వేర్ మండలం ( నేటి ఫోకస్ న్యూస్ ) జులై 30 :**

కల్లేరు మండల తహసిల్దార్ ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కలిసి కల్వేర్ మండల తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి స్వీట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జెడ్పిటిసి నరసింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అలీ, పార్టీ నాయకులు బాలయ్య, మండల అధ్యక్షులు పోచయ్య, సంజీవరెడ్డి, గోపాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యూత్ జవహర్ నగర్ అధ్యక్షుడిగా అశోక్ కుమార్

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 20**



బీఆర్ఎస్ యూత్ విభాగం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా యువ నాయకుడు పొలాస అశోక్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ నాయకులు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కృషి చేస్తానని అశోక్ కుమార్ తెలిపారు. తనకు పదవి ఇచ్చిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# లింగంపల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన తీన్మార్ మల్లన్న టీం







**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జులై :30**

తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్.... మాట్లాడుతూ విద్యార్థులతోని హాస్టల్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాస్మోర్డ్ చార్జెస్ ప్రతి నెల 150 రూపాయలు రావడం లేదు తినే అన్నము లో పురుగులు వస్తున్నాయి అన్న ఎలా తినాలని విద్యార్థులు వాళ్ళ ఆవేదన తెలియజేశారు ఇప్పటివరకు ఇ స్కూల్ యూనిఫామ్ ఇవ్వలేదు . షూస్ ట్రక్కు షర్ట్ .. ఫిల్టర్ వాటర్ రావడం లేదు బాత్రూం సరిగ్గా లేవు ఐదో క్లాస్ నుండి 9వ క్లాస్ వరకు .. సరిపడ బాత్ రూమ్ లేవు అవి సరిగా క్లినికల్ లేవు స్నానాలు చేసే దగ్గర పరిశుభ్రంగా లేదు వాటర్ వల్ల గడ్డి బాగా పేరుకుపోయి దోమల వల్ల అనేక రోగాలు వస్తాయి వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాను వెంటనే కలెక్టర్ గారు లింగంపల్లి గురుకుల పాఠశాలను. సందర్శించాలి ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి.. తీన్మార్ మన టీం



డిమాండ్ చేస్తుంది

## ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎఫర్ట్ సంస్థ వారిచే అవగాహన కార్యక్రమాలు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ బోనకల్లు జులై 30:**

జూలై 30 వ తేదీన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎఫర్ట్ సంస్థ చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో మండలంలోని పలు పాఠశాలల్లో పిల్లలకు, కమ్యూనిటీలలో ఉన్న ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జానకీపురం గ్రామంలోని ఉన్నత పాఠశాల యందు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె హేమ మాలిని మాట్లాడుతూ పిల్లలు అక్రమ రవాణాకు గురికాకుండా తీసుకునే చర్యలను వివరిస్తూ ముఖ్యంగా పిల్లలు అపరిచితులను నమ్మరాదని పిల్లల అక్రమ రవాణాలో మధ్యవర్తులు గురిచేసే ప్రలోభాల గురించి వివరించారు. అలాంటి సందర్భాలు ఎదురైతే తక్షణ సహాయం కోసం పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 100 కి కానీ, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 నెంబర్ కానీ కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీచర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది కేవలం మనుషుల రవాణా మాత్రమే కాకుండా అవయవాల మార్పిడి, బాల బాలికలను బలవంతంగా బాల కార్మికులుగా మార్చడం, వ్యభిచారం లోనికి నెట్టి వేయబడడం, బలవంతంగా క్రిమినల్ యాక్టివిటీలలోకి దింపడం అనగా పిల్లల చేత భిక్షాటన, దొంగతనాలు చేయించడం, డ్రగ్స్ లాంటివి అమ్మకాలు చేయించడం ఇలాంటివన్నీ కూడా అక్రమ రవాణా కిందకే వస్తాయని తెలియజేశారు.ఎఫర్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ నరసమ్మ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాకు బాల కార్మికులుగా ఉన్న వారు, తప్పిపోయిన పిల్లలు, ప్రేమ మరియు ఆకర్షణకు త్వరగా గురయ్యే పిల్లలు, వీధుల వెంబడి తిరిగే పిల్లలు, అనాథ కుటుంబాలకు చెందినటువంటి పిల్లలు మరియు ట్రాఫికింగ్ గురించి మరియు సోషల్ మీడియా వాడకంలో సరైన జాగ్రత్తలు తీసుకోవడం తెలియని కుటుంబాలకు చెందిన పిల్లలు ఎక్కువగా ఈ అక్రమ రవాణాకు గురవుతున్నారని తెలిపారు. తమ సంస్థ చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో ఈ నెల 29, 30, 31 తేదీలలో ఈ ప్రపంచ మానవ అక్రమ రవాణాకు సంబంధించి అన్ని గ్రామాలలో ఉన్నటువంటి కమ్యూనిటీ సభ్యులకు అదేవిధంగా యుక్త వయస్సు బాలబాలికల సమూహాలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు యోహాను, కె బేబీ , అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు మరియు ఆ గ్రామ యాక్టివిటీ లెర్నింగ్ సెంటర్ ఇంచార్జ్ దేవమణి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 30:**



బోనాల పండుగ సందర్భంగా న్యూ బోయిన్ పల్లి చిన్నతొకట సంజీవయ్య నగర్ కాలనీలో జై మహావీర్ భజరంగ్ వ్యాయాంశాలలో అమ్మవారికి పంచామృతా భిషేకం నిర్వహించడం జరిగిందని సోషల్ వర్కర్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ప్రతి సంవత్సరం భూముల పండుగను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అంగరంగ వైభవంగా ఫల హారం బండి ఊరేగింపుగా బయలుదేరింది. ఈ కార్యక్రమంలో రాహుల్, బంగారు, విక్కీ, వెంకట్, అరవిoద్, జై కృష్ణ, సోను, మహేందర్, రాజు, లడ్డు, కార్తీక్, దయ, మహేందర్, శివ, భరత్, సాయిరాం, బజరంగ్ వ్యాయాంశాల సభ్యులు బస్తీ వాసులు పాల్గొన్నారు.

# పూరి గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు మంజూరు చేయాలి

## బికేఎంయు ఆధ్వర్యంలో AO పరమేష్‌కి వినతిపత్రం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ ) జులై :30



ఈ సందర్భంగా BKMU జిల్లా కార్యదర్శి తాజుద్దీన్ మాట్లాడుతూ సంగరెడ్డి జిల్లాలోని సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీ సర్వేనెంబర్ 260 పూరిపాకలు వేసుకున్న వారికి పోసిషన్ పట్టాలు మంజూరు చేయాలని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం వ్యవసాయ కూలీలకు వ్యవసాయ బంధు అనగా సంవత్సరానికి 12 వెలు చెల్లించాలని ఉపాధి హామీ కూలీ ని ఏడాదికి 200 రోజులు పనిదినాలు పెంచాలని . రోజుకు రూ 700 రూపాయలు కులీ చెల్లించాలని స్థలం ఉండి నిర్మించుకోలేని నిరుపే దలకు నిర్మాణా నికి 6 ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని 50 సంవత్సరాల నుండిన వ్యవసాయ కూలీలకు నెలకు రూ 6000 వేల పెన్షన్ మంజూరు చేయాలని ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లిం చాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో బికేఎంయు మండల కార్యదర్శి ముంగి రమేష్ వి పాండు మున్నూరు సునీత అనిత తదితరులు పాల్గొన్నారు



## శ్రీ ఆ శ్రీ సొసైటీ డైరెక్టర్ శ్రీ పూర్ణి రెడ్డి ఆధ్వర్యంలో స్టేషనరీ అందించడం జరిగినది

ఫోకస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 30




ఈరోజు సదాశివపేట మండలము వెంకటాపురం గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీ ఆ శ్రీ సొసైటీ డైరెక్టర్ శ్రీ పూర్ణి రెడ్డి గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ అందించడం జరిగినది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు శ్రీ గడీల సురేష్ చక్కటి పర్యవేక్షణలో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులకు వారి సర్వతోముఖాభివృద్ధి మరియు చక్కటి చదువులకు పేదరికము అడ్డు రాకూడదని ప్రతి ఒక్కరూ నైతికమైన విలువలతో విద్యను అభ్యసిస్తూ పురోగమించాలని విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వెంకటాపురం ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు, తిది ,భోజన కార్యక్రమం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,జులై 30:

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు ఈరోజు తిధి భోజన కార్యక్రమం జరిగింది కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం మంగళవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరయ్య చౌదరి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి కర్నాటి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేకల రమేష్ పాల్గొని పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ యొక్క తిది భోజన కార్యక్రమంలో పిల్లలకు పండ్లు స్వీట్లు అత్తిపళ్ళు తోపాటు చక్కనైన భోజనం పెడుతున్న ప్రధానోపాధ్యాయులు గారిని అభినందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు గ్రామ పెద్దలు రమేష్ పిల్లల తల్లిదండ్రులు కుంపటి శివ కుంపటి చిట్టిబాబు మనీషా స్కూల్ మధ్యాహ్నం భోజనం కార్మికురాలు గవరాజు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 11 ఆలయాలకు 11 బోనాలు సమర్పించిన రామారావు

### అమ్మవారిని పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయి

### గత కొన్ని ఏళ్లుగా అమ్మ వార్లకు 11 బోనాలను సమర్పిస్తున్నాము: సోషల్ వర్కర్ రామారావు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 30:



అమ్మవారిని పూజిస్తే కోరిన కోరిక నెరవేడుతాయని, సోషల్ వర్కర్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... బోనాల పండుగ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం ఒకటో వార్డు న్యూ బోయినపల్లిలోని, దేవాలయాలలో అమ్మవారికి 11 బోనాలు సమర్పించడం జరిగిందని, తమ ఇంటి ఆచారం ప్రకారం ప్రతి సంవత్సరం ఆషాడ మాసం నాలుగోవ మంగళవారం నాడు, తమ ఇంటి నుంచి 11 వివిధ ఆలయాలకు అమ్మవారికి బోనం సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్, సువర్ణ, రాజేందర్, భవాని, కైలాష్, త్రిఅంబికా, స్వరూప, కుమార్, సుగుణ, సోను, విజయకుమార్, బంగారు మహేందర్, విక్కీ, రాహుల్, లియో, తదితరులు పాల్గొన్నారు.

## పాన్ గల్ ఎస్ఐ కి పనిష్మెంట్

### -జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేసిన ఎస్పి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



చట్టాలను అమలు చేసే పోలీసు అధికారే చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకొని ఓ వ్యక్తిపై దురుసుగా వ్యవహరించి చితకబాదిన ఉదంతం సిసి ఫుటేజీల ఆధారంగా వెలుగులోకి వచ్చింది. నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన రంజిత్ కుమార్ అనే వ్యక్తి ఈనెల 28న తన బైక్ పై వెళుతుండగా కారులో ఎదురుగా వచ్చిన పానగల్ ఎస్సై కళ్యాణ్ కుమార్ కు కోపం చిర్రెత్తుకువచ్చి తాను ఒక ఎస్ఐనని తన కారుకే అడ్డం వస్తావా అంటూ కారు దిగి అతనిపై దుర్భాషలాడుతూ కింద పడవేసి చితక్కొట్టాడు. ఎస్సై కొట్టిన దెబ్బలు తట్టుకోలేక ఆ వ్యక్తి అదే రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందాడు. ఆ తర్వాత పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సిసి ఫుటేజ్ ఆధారంగా ఎస్సై దాష్టికం వెలుగులోకి వచ్చింది. అలాగే వివిధ సామాజిక మాధ్యమాలలో ఎస్సై దాష్టికం వైరల్ కావడంతో మల్టీ జోన్-11 ఐజి ఆయనపై విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో వనపర్తి ఎస్పి రావుల గిరిధర్ శాఖపరమైన విచారణ చేపట్టి ప్రాథమిక నివేదికను ఐజి కి అందజేశారు. దీంతో ఆయనను వెంటనే జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్ కు అటాచ్మెంట్ చేసి పూర్తిస్థాయి విచారణ చేపట్టినట్లు ఎస్పి గిరిధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గంజాయి రవాణా కేసులో ఇద్దరికీ 20 సంవత్సరాల కఠినకారాగారశిక్ష

### ఒక్కొక్కరికి రూ.2 లక్షల జరిమానా

### జిల్లా జడ్జి పి చంద్రశేఖరప్రసాద్..

మహబూబాద్ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు) జూలై 30



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ scbc కాలనీ రోడ్డు పై అప్పటి సిఐ శ్రీనివాస్ నాయక్ ఆదేశాలతో ఎస్ఐ భద్రునాయక్ సిబ్బంది తో కలిసి వాహన తనిఖీ నిర్వహిస్తుండగా, లింగాల రోడ్డు నుండి వస్తున్న ట్రాక్టర్ ను ఆపి తనిఖీ నిర్వహిస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్, పక్కన కూర్చునవ్యక్తి పారిపోటానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని పట్టుకొని ట్రాక్టర్ తనిఖీ చేయగా ట్రాక్టర్ ట్రాలీ కిందబాగంలో, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాబిన్ లో 150 గంజాయిప్యాకెట్ లు, (300 కేజీలు- వీటి విలువ సుమారు రూ.30 లక్షలు) పట్టుబడడం జరిగింది.

నిందితుల వివరాలు..

1) బానోత్ కిరణ్ కుమార్ దేవా s/o కిషన్, తండా ధర్మారం.

2) బదావత్ సూర్య, s/o లక్పత్తి, భద్రాద్రి కొత్తగూడెం.

వీరికి మహబూబాబాద్ జిల్లా జడ్జి పి చంద్రశేఖరప్రసాద్ ఇద్దరికీ 20 సంవత్సరాల కఠినకారాగారా శిక్ష మరియు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. ఇట్టి కన్వీక్షన్ రావడంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన అప్పటి సిఐ శ్రీనివాస్ నాయక్ ను.., అధికారులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు